

# ప్రశాంతి పావురం

సాయంత్రం నాలుగు కావస్తోంది. పంచలో పిచుకలు అల్లరిచేస్తున్నాయి. రఘు నిద్ర చెదిరి పోయింది. మంచంమీద లేచి కూర్చుని ఆవలించి, అరువుతెచ్చుకున్న చేతివాచీలో టైము చూశాడు.

అవతలి గదిలో కుక్కిమంచంలోని అమ్మ మూలుగు బాధాకరంగా ఉంది హృదయానికి. కొట్టుగదిలో అక్క గారు ఏవో సద్దుతున్నది. తలుపుమీద తువాలు తీసి భుజానవేసుకుని పెరట్లో నూతిగట్టువైపు నడిచాడు ముఖప్రక్షాళనకి.

ముఖం కడుక్కునివచ్చి చేతి అద్దంలో చూసుకుంటూ తల దువ్వుకుంటున్నాడు. వెనకపాటుగా అక్క రావడం గమనించలేదు మొదట.

"ఒరే, రఘూ!"

ఉలిక్కిపడి చూశాడు.

"అలా బజారుకి వెళుతున్నావేమో! అమ్మకోసం మందు తీసుకువచ్చేసి వెళ్ళరా."

"రామాన్ని పంపవే. నాకు పనుంది."

"ఏం పనేమిటి?"

ఆకలి కడుపులతో నకనకలాడే వారి శరీరాలు, మొహాలు ఎంత అందంగాఉన్నా, వారి పెదాలపై చిరునవ్వు చిందదు. అప్పుచేసి అయినా అవసరాలు గడుపుకో గలిగితే, అప్పటి కదే వెయ్యి ఏనుగుల బలాన్నిస్తుంది. బ్రతుకుపై ఆశాజ్యోతిని వెలిగిస్తుంది.

---

## ఆగష్టు '15 — సుధామ

త్యాగవీరుల రక్తస్రవంతిలో
ఎత్తుగా పెరిగిన వృక్షంలా
ఇరవైఒక్క యేళ్ళక్రితం
ఆకాశంలో రెపరెపలాడింది
త్రివర్ణి.
ఇప్పుడు
దానిలో క్రిందితనం లేని
ఈ దేశం ఇంతకుమునుపు
రెండుసార్లు
మధ్యకు దింపి
మళ్లీ ఎగురవేసింది దాన్ని
ఇవ్వాళ మళ్ళీ ఎగురవేస్తూంది.
ఎదురుదెబ్బలకు
మరతుపాకులకు
గుండె అడ్డంగాపెట్టి
ప్రాణాలొడ్డి
పచ్చదనాన్ని తెచ్చిన పెద్దల్ని
మరువడమే కాకుండా
పచ్చకు పచ్చబొట్టు
పొడిపించుకొని దేశం
తలమీద దెబ్బతిన్న గేదెలా
తల వంచుకొంటూంది
అవినీతికి.

ఎంత మార్పు!
ఆనాటి రక్తస్రవంతి
(దేశ) భక్తికి.
ఈనాడు
స్వార్థానికి, భుక్తికి.
కలహాలు, కక్షలు
కుట్రలు, కుయుక్తుల
కత్రలతో
నీతి, శాంతి
దయ, అహింసల
బుర్రలు పగిలాయి.
బుర్ర తిరిగిపోతూంది
ప్రగతికి పోవాల్సిన జగతి
ఎక్కడికి పోతూంది?
ఇరవైయొక్కవేళ్ళ
శాంతి విహంగం
స్వేచ్ఛగా పూర్తిగా
ఎగురగల్గుతూందా?
? . . . ? . . . ?
కారణం?
ఎవరికి వారు ఆత్మవిమర్శ
చేసుకుంటేనే వస్తుంది
సమాధానం. *

---

"అదిగో, అలాగే అడగద్దంటాను. ఉద్యోగం లేదని ఇంకెలాంటి పనులూ ఉండవనుకుంటావు."

"ఏమ్మహాపనుల్లే, ఫ్రెండ్సంటూ షికార్లు తిరగడమేగా?"

"చాలిస్తావా నీ సాధింపులు? రామాన్ని పంపు" రుసరుసమంటూ వెళ్లిపోయాడు రఘు.

రవరవమని చూచింది అక్కగారు అతన్ని వెనక పాటునే. చెల్లెలు వచ్చింది.

"నాన్నగారికి కాఫీ చేసి ఇచ్చావా?"

అక్క ప్రశ్నకు చెల్లెలు తలకాయ ఊపింది. చెల్లెలికి అర్థమయినా కాకపోయినా రఘు ప్రవర్తనపట్ల విరసనగా మాట్లాడి, చేసేదిలేక పనుల్లోకి వెళ్లిపోయింది అక్కగారు.

రఘు మొండితనంతో బయటపడ్డాడేగాని అతని గుండెలు పీకుతున్నాయి. ఒక్క మార్కు తేడావచ్చి కాబోలు మెట్రిక్ ఫెయిలుకావడంతో అతని చదువు కిక అవకాశమే లేకుండాపోయింది. ఇంట్లో ప్రతి ఒక్కరు తనను చిన్నచూపు చూస్తున్నట్లే అనుక్షణమూ భావిస్తూంటాడు.

బజార్లో ప్రపంచం కళ్లను మిరిమిట్లు గొల్పుతూంది.

రఘును చూస్తూనే సైకిల్‌మీదనించి చెంగున దిగాడు విశ్వేశ్వర్రావు.

"ఏరే, ఏమిటా ముక్కు మూటితనం?"

రఘు ఆగాడుకాని, ఇంకా పరధ్యానంగా ఉంది అతని మనస్సు ఇవాళ.

"మిస్టర్ అని పిలిపించుకోవాలని ఉందేమిటి? — వస్తాయిలేవయ్యా మంచిరోజులు మనకికూడా." హాస్యమాడుతూ అతన్ని ఈడ్చుకుపోయాడు విశ్వేశ్వర్రావు హోటల్లోకి.

'విశ్వేశ్వర్రావూ, నీకేమిట్రా లోటు?' అనుకున్నాడు రఘు లోపల్లోపల.

పరీక్షలు బుద్ధిపూర్వకంగా ఫెయిలయేవారుంటే వాళ్లలో విస్సుకూడా ఒకడు. తనకీ విశ్వానికీ మధ్య తేడా ఎంత ఉందో రఘుకి తెలియని సంగతికాదు.

అయినా అతనితోపాటు ఖుషీగా ఉండడానికి ప్రయత్నిస్తాడు. ఈ రోజు ఎందుకో ఓడిపోతున్నాడు.

విశ్వం ఇంట్లో ఖజానాపెట్టె, తన ఇంట్లో ఖాళీ

---

## పి. రామలక్ష్మి

---

కూరగాయలనుంచీ మారిమారి కనిపిస్తున్నాయి.

గులాబ్‌జాన్ సగానికి మించి తినలేకపోయాడు. చిన్న చెల్లెలు తనకి గులాబ్‌జాన్ ఎంత ఇష్టమో వర్ణించి చెబుతూంటుంది అప్పుడప్పుడు.

విశ్వం ఆరాధించే ప్రకృతిచిత్రాల్లో సముద్రం ఒకటి.

బీచిలో చల్లని ఉప్పుగాలి విసురుతో రఘు వాస్తవంలోకి సర్దుకున్నాడు.

విశ్వం కారం వేరుసెనగపప్పు కొంటున్నాడు. ఆ వేలెడంత వ్యాపారి ఆశగా చూశాడు రఘు టెరిలిన్ దుస్తుల్ని. తరవాత రివ్వుమన్నాడు.

విశ్వం ఇచ్చిన గింజలు పరధ్యానంగా అందుకుని మెత్తని ఇసుకలో అడుగువేస్తున్న రఘుకి, తాను ఎవరో నిర్భాగ్యుల సుతిమెత్తని గుండెలు తొక్కుకుని వెళ్లిపోతున్నట్లు తోచింది. ఆ భావనతో గుండె కలుక్కుమంది. ఈ ఇసుకలో తిరగడం ఒక విధంగా స్వర్గారోహణలాటిదని నిర్వచనం చెప్పుకున్న తనేనా ఈ వేదనామయభ్రాంతిలో మునిగిపోతున్నాడు?

విశ్వం ఎప్పుడు పట్టి లేపాడో తెలియదు. నీరసంగా లేచిన రఘు సముద్రాన్ని కలయజూశాడు. ఎంత లోతైన సముద్రం? ఇది సినిమాలో కనిపించే సముద్రంకాదు. జీవిత సముద్రం. చచ్చేవరకు లోతు అందని సముద్రం.

రఘు ఆ ఊపిరి తిరగని జనసమూహంలో లారీకింద పడవలసిందే. క్షణంలో తప్పింది.

"ఎంత మగాడివైతేమాత్రం లారీ కెదురుగా నడుస్తావుటోయ్" అంటూ వేళాకోళంచేశాడు విశ్వేశ్వర్రావు. లారీడ్రైవరుకూడా కొంచెం మార్పుచేసి ఈ మాటలతోనే తిట్టిఉంటాడని రఘు ఊహించలేదు. ఊహాబలం తగ్గింది పూర్తిగా.

కనురెప్పపాటులో ఓ వ్యక్తి విశ్వాన్ని చూసి విష్ చేశాడు. రఘు పరిచయం చేయబడ్డాడు.

"మా అక్క పెళ్లి సందర్భంలో ఈ రోజు రిసెప్షనోయ్! పెళ్లి హడావిడిలో ఇప్పటి కిలా తేలాను. ఇంకా ఇక్కడే తిరుగుతున్నావేం? మీరిద్దరు తప్పక రావాలి. సరిగ్గా ఆరున్నరకు!" నగరుస్తూ చెప్పి, చెప్పడం ముగియగానే ఆదరాబాదరాగా మాయమయ్యాడు.

సరిగ్గా అరగంట వ్యవధి ఉన్నది.

మొదట రాననే అన్నాడు రఘు. లోపల్లోపల ఆ ఆనందాన్ని ఈ చీకటి బ్రతుకులో మెరిపించుకుందామనిపిస్తున్నా, "డోంట్ బి సిల్లీ" అని విశ్వం

క్షణంలో ఖండించేశాడు మనస్సుని.

ఆడాళ్ల చీరల వన్నెలే చూడాలా? వారి వదనార విందాల అందాలే పరికించాలా? — ఆ సంరంభంలోని సౌందర్యం, చైతన్యం రోజూ ఒక క్షణంపాటు కనిపిస్తే ... అనిపిస్తుంది.

మానవ జీవితంలో — కలలోని మెలకువో, మెలకువ లోని కలో పోల్చుకోలేనట్టి — అపురూపమైన వింత క్షణాలు ఉంటాయి.

తరవాత ప్రోగ్రామ్‌కూడా తప్పలేదు విశ్వానికి. తద్వారా రఘుకీ అంతే! కాంతివంతమైన ట్యూబు లైట్ల వెన్నెల్లో ఓ దేవకన్య గంధర్వగానం చేస్తూంటే కదల బుద్ధివెయ్యలేదుకూడా.

బయటపడుతూ విశ్వం ఆకాశంవంక చూశాడు. నడకలో మైకాన్ని అతను మరింతగా ప్రదర్శించాడు.

వాట్ ఎ బ్యూటీ!

వాట్ ఎ సాంగ్!

రఘు పకపక నవ్వేశాడు.

"పుణ్యం ఉంటుంది, ఇంగ్లీషులో కవిత్వం అల్లబోకు సుమీ! ఆంగ్లేయులు చదవలేక చచ్చి పోతారు, మనకి బాగానే ఉన్నా."

విశ్వంలో హుషారు వీసమంత తగ్గలేదు. "ఊరుకో వయ్యా భయ్యా! నేను కవిత్వం అల్లితే ఇంగ్లీషులోనే అల్లుతా. తందన్నా బొందన్నా ఉన్నట్టు లేదు. అందుకే గదా మనవాళ్లంతా పాశ్చాత్యుల పద్ధతులంటే పడిచస్తారు, పెళ్లాం విషయంలోతప్ప" అన్నాడు.

"సరే, నేనూ ఇంగ్లీషులోనే పాడనా?" అన్నాడు రఘు.

"విట్‌ల్స్ విట్‌ల్స్ ఎవ్విరివేర్
నాట్ ఎ స్క్రాప్ టు ఈట్
వాటర్ వాటర్ ఎవ్విరి - వేర్
నాట్ ఎ డ్రాప్ టు డ్రింక్."

దారి మలుపు రాగానే గతుక్కుమంది రఘు గుండె. ఇల్లు దగ్గిరపడుతూంది.

గుడ్‌నైట్ చెప్పబోతున్న వాడి నోరు నొక్కి, సెంటర్‌లో ఓ దుకాణందగ్గిరికి లాక్కుపోయాడు విశ్వం.

దానికావేళే ప్రారంభోత్సవం. లౌడ్‌స్పీకర్ సినిమా పాటలతో పరిసరాల్ని ముంచేస్తున్నది.

విశ్వాన్ని చూడగానే దుకాణదారుడు ఉత్సాహం పుంజుకుంటూ కూల్‌డ్రింకులు సర్వ్‌చేయించాడు వద్దంటున్నా వినకుండా.

మళ్లీ ఉత్తేజం ఉప్పెనలా పడబోయింది రఘు మీద. కాని ఒక్క క్షణం ...

అల్లంత దూరాన తమ్ముడి దీనవదనం అగుపడేసరికి హృదయం గభాలున పాతాళానికి దిగజారింది. ఆకలి కడుపులున్న శరీరాలకికూడా అందమైన మొగాలు ఉంటాయి. కాని ఆ మొహాలలోని పెదవులపై చిరునవ్వు లుండవు; ఉదయించవు. కుక్కిమంచంలో అమ్మ జ్ఞాపకం వచ్చింది. లౌడ్‌స్పీకర్లో గిరిగిరతిరిగే ముప్పయ్ ఆయిదేళ్ల మేళవింపు కలిగిన, ఉద్రేకపరచగలిగిన యుగళ ప్రణయగీతం, రవిశంకర్ సితార్‌లో విషాద వాదనంతా మారిపోయిందేమిటి?

తమ్ముడికి కనబడకుండా వీథిలోకి తప్పుకున్నాడు.

విశ్వంతోపాటు వెనక్కి తిరిగినప్పుడు, "విశ్వం! ఏమీ అనుకోనంటే ఒక సాహసం చేస్తాను" అన్న రఘు మాటలు విశ్వాన్ని ఆశ్చర్యచకితుణ్ణి చేశాయి.

"ఏమిటది, రఘూ? ఇవాళంతా అదో మోస్తరుగా కనిపిస్తున్నావ్? చెప్పు, చెప్పు, ఫర్వాలేదు."

"ఒకటడుగుతాను, చెప్పు. విన్నావా! బీదవాళ్లు అప్పులు చెయ్యడం తప్పా?"

క్షణంకంటె ఆలస్యం చెయ్యలేదు విశ్వం. "ఎంత కావాలి, రఘూ?"

మొదటిసారిగా అప్పును, తప్పు అనుకున్నదాన్ని చేస్తున్నందుకు రఘు కళ్లు చెమ్మగిల్లాయి, తనకే తెలియనంత అస్పష్టంగా. యాభై తీసుకున్నాడు.

విశ్వం విడిపోగా, అతను మొదట నడిచినది మెడికల్ స్టోర్స్‌వైపు. డాక్టరు చెప్పిన మందు గుర్తుతెచ్చుకున్నాడు.


రఘు చేతిలో మందు, ఇతర వస్తువులు చూస్తూనే అక్కగారి ముఖం వికసించింది.

ఆల్కాహాల్ బాటిల్, హార్లిక్సు, ద్రాక్షపళ్ళు, ఇంటిల్లిపాదికీ సరిపడే రొట్టె బల్లమీద వరసగా పెట్టాడు.

"సాయంత్రం బియ్యం అప్పుకని వెళ్లడానికి మొహం చెల్లలేదురా, తమ్ముడూ!" అంది అక్క రొట్టెనే చూస్తూ.

జబ్బులో తీసుకుంటున్న తల్లి తృప్తిగా నిట్టూర్చింది: "ఈ రాత్రి నిద్రకి లోటు లేదు." ★


చిత్రకళను తెలుగు భాషలోనే నేర్చుకోండి.



స్థాపితం: 1957 ఫోన్ నెం: 82796

చిత్రకళయొక్క సకల భాగములను, మీరు ఉండు స్థలములందు ఉండే రెండు సంవత్సరములలో శ్రేష్ఠమైన తపాల పాఠముల ద్వారా అభ్యసించవచ్చును.

పాఠములు తేలికైన బొమ్మలతో విశదపరచి యుండుటచే చదువుగలవారు, సామాన్యులు, స్త్రీ పురుషులు, విద్యార్థి, విద్యార్థినిలు సులభంగా అర్థంచేసుకొని అభ్యసించుటకువీలగును. తెలుగు, తమిళం, మలయాళం, ఇంగ్లీషులలో మీకు నచ్చిన భాషలో చదివి అభ్యసించవచ్చును.

వివరములకు 50పై. స్టాంపులతో వ్రాయుండి.

SANTHANU'S CHITIRA VIDYALAYAM
C/o Chitirakullan, Madras-2.



జ్యోతిష సాముద్రికం

రచన: శార్వరి

ప్రాచ్య పాశ్చాత్య, భారతీయ హస్త సాముద్రిక రహస్యాలన్నీ పరిశోధించి, పదేండ్లు పరిశ్రమించి వ్రాసిన గ్రంథం. ఒక్కొక్క రేఖను గురించి కొన్ని పందల పాయింట్లుగల అపూర్వ హస్తసాముద్రిక సంక్షేపం. నూరు చిత్రాలతో 500 పేజీల పుస్తకం. వెల ఆరు రూపాయలే. పోస్టేజి అదనం.

CRESCENT BOOKS,
12B-Subba Reddy St., MADRAS-33.



గ్రామ కరణములు

భూమిశిస్తు జంత్రి

ఇందులో ఎకరములను హెక్టార్లకును, హెక్టార్లను ఎకరములకును మార్పుపట్టీ యున్నది. 1భా. భూమి శిస్తు జంత్రి. 2 భా. తీరువ జంత్రి. 3 భా. యూనిట్ల జంత్రి. 1, 2 భాగములు కలిపిన పద్దు తెలుసు. ఇది కరణములకు ఎంతో ఉపయోగము.

వెల: రూ. 5—00. పోస్టేజి అదనము.

బాలసరస్వతీ బుక్ డిపో,
కర్నూలు

SWASTIK



మీకు సంతానం లేదా!




అమూల్యము, శక్తివంతమునైన మూలికల యోగము. ఆపరేషన్లు చేయించి, నిరాశ చెందిన సోదరీమణులు సంతానవతులై యోగ్యతాపత్రము లిచ్చియున్నారు.

వెల: రు. 10/- పోస్టేజి ప్యాకింగ్ అదనం.

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వేస్టేషను వద్ద, రామాలయం వీధి,
తెనాలి 2.